## ఎస్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన    తేదీ.29-08-2024.

## ఇళ్ళలో దొంగతనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు.

సమాజంలో వివిధ రకాల నేరాలు జరుగుతూ ఉంటాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మరియు ప్రయాణం చేయు సమయంలో ఏమరపాటుగా ఉండటం వలన జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు క్రైమ్ ఏ.డి.సి.పి. ఎం.కృష్ణ మూర్తి నాయుడు పర్యవేక్షణలో క్రైమ్ ఏ.సి.పి. స్రవంతి రాయ్, సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్లు వారి సిబ్బందితో కలిసి నగరంలోని ముఖ్య ప్రదేశాలలో, అపార్ట్మెంట్ల లోని ప్రజలకు దొంగతనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

ఈ నేపధ్యంలో ఈ రోజు ది.29.08.2024 తేదీన మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని వెటర్నరీ కాలనీ లోని హనుమాన్ టవర్స్ అపార్ట్మెంట్ల లో నివసిస్తున్న ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి, దొంగతనాలు ఏవిధంగా జరుగుతాయి మరియు నేరాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, పోలీస్ కమిషనర్ గారు ప్రవేశపెట్టిన ఈ పహారా గురించి, డైయల్ 100, 112, ఎల్.హెచ్.ఎమ్.యస్ యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి క్రైమ్. ఏ.డి.సి.పి. ఎం.కృష్ణమూర్తి నాయుడు, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ కిషోర్ గారు మరియు వారి సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా క్రైమ్. ఏ.డి.సి.పి. ఎం.కృష్ణమూర్తి నాయుడు సమావేశంలోని ప్రజలతో మాట్లాడుతూ..... ఊరు వెళ్ళే సమయంలో తప్పనిసరిగా లోకల్ పోలీస్ వారికి సమాచారం అందించాలని, ఎల్.హెచ్.ఎమ్.యస్ ను ఉపయోగించుకోవాలని, దీని వలన ఎవరైనా దొంగ ఇంటిలోనికి వస్తే వెంటనే అలారం మోగడం తోపాటు సమీపంలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరి దొంగలను పట్టుకోవచ్చు మరియు దొంగతనం జరగకుండా చూడవచ్చని, మీ దగ్గర ఉన్న విలువైన వస్తువులను లాకర్స్ లలో పెట్టుకోవాలని, పోలీస్ కమిషనర్ గారు ప్రత్యేకంగా ఈ పహారా యాప్ ద్వారా బీటు పోలీస్ వారికి త్వరితగతిన సూచనలు అందించడానికి ఉపయోగపడుతుందని వివరించడం జరిగింది.

అదేవిధంగా అపార్ట్మెంట్ల పరిసరాలను పరిశీలించి చుట్టూ లైటింగ్ పెంచుకోవాలని, సెక్యూరిటీ పరంగా సి.సి.కెమెరాలను, వాచ్ మెన్ లను ఏర్పాటు చేసుకోవాలని, సదరు వాచ్ మెన్లు అపార్ట్మెంట్ వద్దకు రాత్రి సమయంలోనే కాకుండా పగటి సమయంలో ఎవరు వచ్చిన వారిని ఎవరు ఎందుకు వచ్చారు అని ప్రశ్నించే విధంగా తగు సూచనలు ఇవ్వాలని ఈ విధంగా అప్రమత్తంగా ఉంటూ దొంగతనాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది